ప్రిలిమినరీ, మెయిన్స్‌కు ఉచిత శిక్షణ

మెదక్ మున్సిపాలిటీ, జూలై 23: సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షల ఉచిత శిక్షణకు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి, స్టడీ సర్కిల్ ఇన్‌చార్జి లింగేశ్వర్ మంగళవారం పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో గల ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఈ శిక్షణ ఉంటుందన్నారు. డిగ్రీ ఉత్తీర్ణులై కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించరాదన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 31వ తేదీలోగా http://tsstudycircle.cgg.gov.in వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులను రాత పరీక్ష ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 040-23546552, 9849526767, 9908540687 నంబర్లలో సంప్రదించాలన్నారు.

సైబర్ నేరగాళ్ల వలలో యువతి

- బ్యాంకు ఖాతాలో నుంచి రూ.5 లక్షలు మాయం

తూప్రాన్, జూలై 23: సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని ఓ యువతి రూ.5 లక్షలు పోగొట్టుకున్న ఘటన తూప్రాన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శివానందం కథనం ప్రకారం.. ఇంటర్నేషనల్ కొరియర్ నుంచి కాల్ చేస్తున్నాం అంటూ తూప్రాన్‌కు చెందిన ఓ యువతికి సైబర్ నేరగాళ్ల నుంచి సోమవారం కాల్ వచ్చింది. ఫోన్ లిఫ్ట్ చేయగానే సైబర్ నేరగాడు మీ పేరు మీద కొరియర్ వచ్చిందని సదరు యువతికి చెప్పాడు. తాను ఎలాంటి ఆర్డర్ చేయలేదని ఆమె తెలిపింది. దీంతో సైబర్ నేరగాడు తెలివిగా కొరియర్ క్యాన్సిల్ చేయాలి, సైబర్ క్రైమ్ బ్యూరోతో కనెక్ట్ అవడానికి మీ మొబైల్‌లో 1 నొక్కండి అని సూచించాడు. దీంతో ఆమె 1 నెంబర్ నొక్కగానే స్కైప్ వీడియో కాల్‌లో ఐసీఐసీఐ బ్యాంకు వెరిఫికేషన్ అని ఆమె సమాచారాన్ని వివరించింది. అవి తన వివరాలే అని పేర్కొంది. మీ బ్యాంకు ఖాతాలో రూ.6 లక్షలు పడ్డాయి, చెక్ చేసుకోండి అని చెప్పగా, ఆమె తన మొబైల్ బ్యాంకు యాప్ ఓపెన్ చేసింది. యాప్ సరిగా పని చేయలేదు. కాల్ కట్ అయిన తర్వాత తన బ్యాంకు స్టేట్‌మెంట్ చెక్ చేసుకోగా బాధితురాలి బ్యాంకు ఖాతాలో రూ.6 లక్షలు లోన్ తీసి, మరీ రూ.5 లక్షలు కాజేసినట్లు గుర్తించింది. వెంటనే 1930కి ఫోన్ చేసి తనకు జరిగిన సైబర్ మోసం తెలిపింది. తన ఖాతాలో మిగిలిన రూ.లక్షా 20 వేలను యువతి ఖాతాను ఫ్రీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు.

ఈపాస్ ద్వారా ఎరువులు విక్రయించాలి

- ఏవో లక్ష్మీ ప్రవీణ్

ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న ఏవో

చిన్నశంకరంపేట, జూలై 23: ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించాలని ఎరువుల డీలర్లకు ఏఈవో లక్ష్మీప్రవీణ్ సూచించారు. మంగళవారం ఆయన చిన్నశంకరంపేటలోని రైతుఆగ్రో కేంద్రాన్ని సందర్శించి, ఈ పాస్ యంత్రాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ తమ ఆధార్‌కార్డు తీసుకొని వచ్చి ఈపాస్ ద్వారానే ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు. ప్రతి వారం తనిఖీ చేయడం జరుగుదుందన్నారు. నకిలీ ఎరువులను విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువులను కొనుగోలు చేసినప్పుడు రైతులు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలన్నారు.

ఎల్లమ్మకు ఘనంగా బోనాలు

పెద్దశంకరంపేటలో రేణుకా ఎల్లమ్మకు బోనాలను తీసుకెళ్తున్న మహిళలు

పెద్దశంకరంపేట, జూలై 23: ఏటా ఆషాఢమాసంలో జరిగే బోనాల జాతరలో గ్రామ దేవతలకు బోనాలను అమ్మవార్లకు సమర్పించారు. మంగళవారం పెద్దశంకరంపేటలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు. బోనాలను ఊరేగింపుగా బయలు దేరి రేణుకామాత ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల్లో అమ్మ వార్ల కు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించారు. పసుపు, కుంకుమలతో పూజలు చేశారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు

కొల్చారం, జూలై 23: గ్రామాల్లో ఉపాధి పనులపై సామాజిక తనిఖీ సిబ్బంది సోషల్ ఆడిట్ నిర్వహిస్తారని ఎంపీడీవో లక్ష్మీ నర్సింహులు తెలిపారు. ప్రతి ఒక్కరికీ పని కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొల్చారం ఎంపీడీవో కా ర్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ సిబ్బంది, ఏపీవో మహిపాల్‌రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో సూపరింటెండెంట్ విఠల్, ఎస్ఆర్‌పి రవి ఉన్నారు.

ఏడుపాయల్లో కబేళా మూసివేత

పాపన్నపేట, జూలై 23: ఏడుపాయల వనదుర్గామాత ఆలయం వద్ద ఉన్న కబేళాను తాత్కాలికంగా మూసివేసినట్లు ఈవో కృష్ణప్రసాద్, చైర్మన్ బాలాగౌడ్ మంగళవారం తెలిపారు. ఆలయం వద్ద జంతువులను బలి చేసే కబేళాను కొన్నేళ్లుగా కాంట్రాక్టర్ నిర్వహించేవాడు. భక్తుల నుంచి ఆరోపణలు రావడంతో సంబంధిత కాంట్రాక్టరును ఆలయ అధికారులు మూడు నెలల కిత్రం తొలిగించారు. అప్పటి నుంచి ఆలయ సిబ్బందితో కబేళాను నిర్వహిస్తున్నారు. కబేళా నిర్వహణపై గొడవలు జరగడంతో, కాంట్రాక్టర్ కోర్టుకు వెళ్లాడు. వేర్వేరు కారణాలతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కబేళాను మూసి వేసినట్లు వారు తెలిపారు. ఈ మేరకు మంగళవారం సీల్ వేసి మూసివేసినట్లు పేర్కొన్నారు.

లోతట్టు ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తా

రోడ్డును పరిశీలిస్తున్న చైర్మన్ జితేందర్‌గౌడ్, ఏఈ సాయిరాంరెడ్డి

రామాయంపేట, జూలై 23: పురపాలికలోని లోతట్టు ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, కమిషనర్ దేవేందర్, ఏఈ సాయిరాంరెడ్డి తెలిపారు. మంగళ వారం పట్టణంలోని మున్సిపల్ అధికారులతో లోతట్టు ప్రాంతాలు టీచర్స్, రెడ్డి కాలనీ, కేసీఆర్ కాలనీ డబుల్‌బెడ్‌రూమ్‌లను పరిశీలించారు. పట్టణం నుంచి ప్రభుత్వ దవాఖాన, హమాలీ కాలనీ, వెంకటేశ్వర కాలనీ నుంచి డబుల్ బెడ్ రూమ్ వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని, మరమ్మతు చేస్తామన్నారు. వారితో మున్సిపల్ వర్క్‌ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కే హైమద్ ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీఎమ్మెల్యే

కౌడిపల్లి, జూలై 23: మండలంలోని ధర్మసాగర్, దేవులపల్లి, రాయిలాపూర్, కౌడిపల్లి గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పరామర్శించి, ఓదార్చారు. కుటుంబ వారికి తనవంతు సహాయ సహకారం అందజేశారు. అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో మహమ్మదనగర్ సొసైటీ బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి, కౌడిపల్లి ముదిరాజ్‌సంఘం అధ్యక్షుడు మల్లేశం ఉన్నారు.

రామాయంపేటలోని రైస్‌మిల్‌లో తనిఖీ చేస్తున్న డీఎస్‌వో బ్రహ్మారావు

బియ్యం నిల్వలపై లెక్క పక్కాగా ఉండాలి

నర్సాపూర్: లింగాపూర్ సమీపంలో గల రైస్‌మిల్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంసీఎస్ హరికృష్ణ

చేగుంట: నార్సింగి మండల కేంద్రంలోని రైస్‌మిల్స్‌ను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

వెల్దుర్తిలోని శివసాయి రైస్‌మిల్లును తనిఖీ చేస్తున్న తహసిల్దార్, ఎస్సై, ఇన్‌చార్జి ఎంపీడీవోలు

- జిల్లా సివిల్ సప్లై అధికారి బ్రహ్మారావు
- రామాయంపేట, నార్సింగి, వెల్దుర్తి, నర్సాపూర్, పెద్దశంకరంపేట, తదితర మిల్లుల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

రామాయంపేట, జూలై 23: రైస్‌మిల్లుల్లో బియ్యం నిల్వలపై లెక్కలు ఉండాలని జిల్లా సివిల్ సప్లై అధికారి బ్రహ్మారావు తెలిపారు. మగళవారం రామాయంపేటకు విచ్చేసిన ఆయన శివారులోని భద్రకాళి రైస్‌మిల్లును తనిఖీ చేశారు. మిల్లులో బియ్యం స్టాక్‌ను పరిశీలించారు. స్టాక్ రికార్డుల్లో ఉండాలని, బియ్యం నిల్వలపై ప్రభుత్వం దృష్టి సారిస్తున్నదన్నారు. మిల్లు యజమానులు ప్రభుత్వం సూచించిన బియ్యాన్నే కొనసాగించాలన్నారు. బియ్యం తరలించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనతో తహసీల్దార్ రజనీకుమారి, ఎస్సై రంజిత్, ఆర్ఐ రాజు ఉన్నారు.

పెండింగ్ బియ్యాన్ని త్వరితగతిన అందజేయాలి

నర్సాపూర్,జూలై23: పెండింగ్ బియ్యాన్ని ప్రభుత్వానికి త్వరితగతిన అందజేయాలని డీఎంసీఎస్ హరికృష్ణ రైస్‌మిల్లర్లకు సూచించారు. నర్సాపూర్‌లోని పలు రైస్‌మిల్లులను సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీస్ శాఖలకు చెందిన అధికారులు తనిఖీ చేశారు. మెదక్ జిల్లాలో 23 రైస్‌మిల్లులు, నర్సాపూర్ డివిజన్ పరిధిలోని 6 రైస్‌మిల్లులను తనిఖీ చేశామన్నారు. తనిఖీల్లో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్లు కమలాద్రి, జ్ఞానజ్యోతి, ఆర్ఐలు సిద్దిరాంరెడ్డి, ఫైజల్, సీఐ జాన్‌రెడ్డి, ఎస్సై పుష్పరాజ్, ఆయా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

నార్సింగిలోని పలు రైస్‌మిల్లుల్లో..

చేగుంట, జూలై 23: నార్సింగి మండల కేంద్రంలోని పలు రైస్‌మిల్స్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. సీఎంఆర్‌కు సంబంధించిన ధాన్యం వివరాలను రికార్డులు, ధాన్యంను పరిశీలించారు. నివేదికలను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. తనిఖీల్లో తహసీల్దార్ షేక్ కరీం, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎస్సై అహ్మద్ మోయినోద్దీన్ పలువురు పాల్గొన్నారు.

వెల్దుర్తి శివసాయి రైస్‌మిల్లులో..

వెల్దుర్తి, జూలై 23: వెల్దుర్తిలోని శివసాయి రైస్‌మిల్లుల్లోని ధాన్యం బస్తాలను ఇన్‌చార్జ్ ఎంపీడీవో విఘ్నేశ్వర్, ఎస్సై నవతతో కలిసి తహసీల్దార్ తులసీరాం తనిఖీలు చేశారు. ప్రభుత్వం పంపిన ధాన్యం బస్తాలపై వివరాలు సేకరించారు. శివసాయి రైస్‌మిల్లుకు మొత్తం 1,94,544 బస్తాలు పంపగా, 1,92,517 బస్తాలు ఉన్నాయని, 2027 బస్తాల ధాన్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించామన్నారు. రైస్‌మిల్లు యజమాని వివరణ కోరగా తక్కువగా ఉన్న ధాన్యం డబ్బులను వారం రోజుల్లో చెల్లిస్తానని రాతపూర్వకంగా రాసిచ్చినట్లు అధికారులు తెలిపారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట, జూలై 23: మండలంలోని రైస్‌మిల్లులను జిల్లా అధికారుల ప్రత్యేక బృందం తనిఖీ చేసింది. మండలంలోని శివాయపల్లి, ఉత్తులూరు, మాచ్రెట్‌పల్లి, పెద్దశంకరంపేట రైస్‌మిల్లుల్లో ఖరీఫ్, రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం వివరాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో రేగోడ్ తహసీల్దార్ బాలలక్ష్మి, టేక్మాల్ తహసీల్దార్ కృష్ణ, స్థానిక తహసీల్దార్ గ్రేసీబాయి, ఎస్ఐ శంకర్, డిటి శ్రీనివాస్, ఆర్ఐ శరనప్ప, సూపరింటెండెంట్ షకీల్, తదితరులున్నారు.

పోలీస్ వ్యవస్థపై నమ్మకం కలిగించాలి

రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

- ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరించాలి
- ఫిర్యాదుతోనే సత్వరంగా పరిష్కరించాలి
- ఫైల్స్ పెండింగ్‌లో ఉండొద్దు
- ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

రామాయంపేట, జూలై 23: పోలీసులంటే ప్రజల్లో నమ్మకం కలిగించాలని అప్పుడే, సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎస్పీ.ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం రామాయంపేటకు విచ్చేసిన ఎస్పీ, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి విలేకరులుతో మాట్లాడారు. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదుతో వచ్చిన వారికి సాదరంగా ఆహ్వానించాలన్నారు. వారు ఎలాంటి ఫిర్యాదుతో వచ్చారో పరిశీలించి, ఫిర్యాదును తీసుకోవాలన్నారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా వాటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. పోలీసులు ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండాలన్నారు. ఫ్రెండ్లీగా ఉన్నప్పుడే మనకు పోలీస్‌గా గౌరవం పెరుగుతుందన్నారు. ఫిర్యాదుదారుల ఫైల్స్‌ను పెండింగ్‌లో ఉండవద్దన్నారు. అనంతరం స్టేషన్‌లో ఉన్న సీసీ కెమెరాలు, పరిసరాలు పరిశీలించి పోలీస్ సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ పరిధిలోని నేర ప్రవృత్తిని కలిగి ఉన్నవారిని ప్రతిరోజు వారిపై దృష్టి పెట్టాలన్నారు. నేరాలకు పాల్పడే వారిపై ఎప్పటికప్పుడు నిఘా కొనసాగించాలన్నారు. నిరంతరం బ్లూకోట్స్, పెట్రో కార్స్, పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డయల్ 100కు కాల్ రావడంతోనే వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఎస్పీ వెంట రామాయంపేట సీఐ.వెంకటరాజాగౌడ్, ఎస్సై.రంజిత్‌లు ఉన్నారు.

నిజాంపేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

నిజాంపేట, జూలై 23: నిజాంపేట పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి సందర్శించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులపై మంచిగా ప్రవర్తించి, సమస్యను గుర్తించాలన్నారు. ఎస్పీతో సీఐ వెంకట రాజగౌడ్, ఎస్సై శ్రీనివారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

సామాజిక చైతన్య సారథి కవి దాశరథి

దాశరథి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నర్సాపూర్, జూలై 23: కవి దాశరథి కృష్ణమాచార్యులు సృజనాత్మక రచనలతో ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని కలిగించారని కవి డా.రాయారావు సూర్యప్రకాశ్ వెల్లడించారు. మంగళవారం మండలంలోని కాగజ్‌మద్దూర్ జడ్పీహెచ్ఎస్‌లో దాశరథి శత జయంతిని మంగళవారం నిర్వహించారు. దాశరథి కవిత్వంతో కథలు, నాటికలు కూడా రాశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ చారి, యూసుఫ్ షరీఫ్, మహేందర్‌రెడ్డి, సురేశ్, సుందరయ్య, వెంకటేశ్వర్‌రావు, అప్పలనాయుడు, కవిత పాల్గొన్నారు.

విద్యార్థులకు వాటర్ బాటిల్స్, బిస్కెట్స్ అందజేత

రామాయంపేట, జూలై 23: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్లు, బిస్కెట్స్‌ను మంగళవారం అందజేశారు. పట్టణానికి చెందిన ఐరేని చిన్నికృష్ణుడు పుట్టినరోజు సందర్భంగా వాటర్ బాటిళ్లు, బిస్కెట్లు అందజేశారు.

అల్లుకున్న నిర్లక్ష్యం

నిజాంపేట, జూలై 23: నిజాంపేట నుంచి చల్మెడ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్ కలుపు, తీగ జాతి మొక్కలతో అల్లుకుని ఉంది. విద్యుత్ స్తంభాలతో పాటు వైర్లకూ తీగాలు అల్లుకున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

పొంగుతున్న ఘన్‌పూర్ ఆనకట్ట

పాపన్నపేట, జూలై 23: ఘన్‌పూర ఆనకట్ట (వనదుర్గ ప్రాజెక్టు)ఇటివల కురిసిన వర్షాల మూలంగా పొంగిసొర్లుతుంది. దీంతో ఆనకట్ట పరిధిలొని పాపన్నపేట, కొల్చారం, మెదక్, హవేళీఘన్‌పూర్ మండల పరిధిలో ని 22వేల ఎకరాల పంటలకు సాగునీరు అందనున్నది.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

- మెదక్ జిల్లా వైద్యాధికారి శ్రీరామ్



జేత్రాంతండాలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో పలు సూచనలు చేస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

చేగుంట, జూలై 23: సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ తెలిపారు. మండలంలోని గొల్లపల్లి జేత్రాం తండాలో ఒకే కుటుంబానికి చెందిన రాథుల ధను, సరిత, బాబుకు జ్వరం రావడంతో వైద్య పరీక్షలు చేయించారు. ముగ్గురికి డెంగ్యూ లక్షణాలు కనిపించాయి. అందులో ఒకరికి నయం అయ్యింది. మరో ఇద్దరు లచ్చుమక్కపల్లి ఆర్‌వీఎం దవాఖానలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న చేగుంట పీహెచ్‌సీ వైద్యుడు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో తండాలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్య పరీక్షలు చేశారు. మంగళవారం జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, జిల్లా మలేరియా వైద్యులతో కలిసి తండాను సందర్శించారు. డెంగ్యూ బారినపడిన వారి ఇంటి పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలంలో దోమలు, ఈగలతో అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదన్నారు. కాచి వడబోసిన నీటిని మాత్రమే తాగాలని, వేడి పదార్థాలు మాత్రమే తీసుకోవాలని, నీటిని నిల్వ ఉంచరాదని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా ప్రోగాం డాక్టర్ నవీన్, అసిస్టెంట్ విజయేందర్, పల్లె దవాఖాన వైద్యులు మనోహర్, దుర్గాభావని, సోని, చేగుంట సిబ్బంది ఎంఎల్‌టీ నర్సింహులు, సూపర్ వైజర్ పద్మ, ఏఎన్ఎంలు ప్రమీలా, సునీత, దేవమ్మ, పద్మ, భాగ్య, ఆశలు ఉన్నారు.

గిరిజన రైతులపై దాడులు దారుణం

- అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్
- మెదక్ దవాఖానలో గిరిజన రైతులకు పరామర్శ

జిల్లా కేంద్ర దవాఖాన వద్ద బాధితులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

మెదక్, జూలై 23 (నమస్తే తెలంగాణ) : అధికార దాహంతో కాంగ్రెస్ నాయకులు అరాచకాలకు పాల్పడుతున్నారని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆరోపించారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం షాబాద్ తండాలో గిరిజన రైతులపై దాడిచేయడం దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. ఘటనపై బాధితులతో కలిసి మంగళవారం మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డిని కలిసి ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం క్రాంతికిరణ్ మాట్లాడుతూ... అధికార పార్టీ నేతల దాడిలో గిరిజనులు ప్రాణాపాయ స్థితిలో మెదక్ ప్రభుత్వ దవాఖానలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడిలో బుజ్జి, యమున, ప్రమీల అనే గిరిజనులు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. భూమిని ఆక్రమించడానికి యత్నిస్తున్న వారిని అడ్డుకుంటే దాడులకు పాల్పడి హత్యాయత్నానికి పాల్పడడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇంత జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోకుండా బీఆర్ఎస్ శ్రేణులపై కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. మంత్రి దామోదర రాజనర్సింహ అండతో కాంగ్రెస్ శ్రేణులు విర్రవీగుతున్నారని, అందోల్ నియోజకవర్గంలో పోలీసులు కండువాలు లేని కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బాధితులకు న్యాయం చేయాల్సిందిపోయి, అధికార పార్టీకి చెందిన వారికి పోలీసులు సహకరిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు వాస్తవ విషయాలు తెలుసుకొని న్యాయం చేయాలని ఆయన కోరారు. అనంతరం మెదక్ జిల్లా దవాఖానలో చికిత్స పొందుతున్న గిరిజన మహిళను పరామర్శించి, వారికి అందుతున్న వైద్యసేవలపై వైద్యులను ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అడిగి తెలుసుకున్నారు. అయన వెంట టేక్మాల్ మాజీ ఎంపీపీ స్వప్నారవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బత్తుల వీరన్న, జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మహేందర్, గిరిజనులు పాల్గొన్నారు.

రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

- ముందే విత్తనాలు ఎంపిక చేసుకోవాలి
- కచ్చితంగా భూసార పరీక్షలు చేయించాలి
- రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో పంటలపై అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ వసంత సుగుణ

రామాయంపేట/కౌడిపల్లి/నిజాంపేట/అల్లాదుర్గం/వెల్దుర్తి/చేగుంట, జూలై 23: ఖరీఫ్‌లో పంటలు వేసుకునే ముందే విత్తనాలను ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులకు అవగాహన కల్పించారు. మంగళ వారం జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లోని రైతులకు పలు సూచనలు సలహాలిచ్చారు. రైతులు తమ పంట పొలాల్లో భూసాంద్రతను బట్టి విత్తనాలను వేసుకోవాలన్నారు. కచ్చితంగా భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. భూమిలో ఎలాంటి పంటలు పండుతాయో వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకే విత్తనాలను విత్తుకోవాలని సూచించారు. భూసారాన్ని బట్టి రసాయనిక ఎరువులు వేయాలన్నారు. ఖరీఫ్‌లో రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. సేంద్రియంతో మంచి పంటలు పండడమే గాకుండా చీడపీడల నివారణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రైతులకు ఏదైనా కారణాలచే రుణమాఫీ రానిచో దాని నుంచి గ్రీవెన్స్ తీసుకుని అర్హులైన రైతులకు ఆధార్‌కార్డుతో లోన్ వివరాలు తెలుసుకుని రైతులకు తెలిపారు. 28 జూన్ లోపు ధరణిలో డిజిటల్‌సైన్‌తో కొత్తగా పట్టాపాస్ బుక్ తీసుకున్న వారు, 59 ఏండ్ల లోపు వయస్సు వారు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని సూచించా రు. ఆగస్టు 1నుంచి 24వ తేదీ లోపు వ్యవసాయశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని రైతులకు తెలిపారు. బీమా ఫారం, పట్టాపాస్ బుక్, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్‌లను క్లస్టర్ల వారీగా ఉన్న ఏఈవోలకు అందజేయాలని పేర్కొన్నారు. తప్పుల సవరణకు ఈ నెల 30 వరకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జాబ్ మేళాలో 20 మంది అభ్యర్థులు ఎంపిక

మెదక్ మున్సిపాలిటీ, జూలై 23: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీఎస్‌కేసీ, ఇండస్ ఇండ్ బ్యాంకు సంయుక్తంగా మంగళ వారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈమేళాలో 100 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. అందులో అర్హతలు కలిగిన 20 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ హుస్సేన్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మేళాలో టీఎస్‌కేసీ సమన్వయకర్త ప్రవీణ్‌కుమార్, ఇండస్ ఇండ్ బ్యాంకు మేనేజర్ గోవర్ధన్, అధ్యాపకులు తిరుమల్‌రెడ్డి, క్రాంతికిరణ్, హరిత, శేఖర్, అంజయ్య పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి

చేగుంట, జూలై 23: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ వివక్షకు గురైందని మాజీ జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలరాం బాబు అన్నారు. రాష్ట్రం నుంచి 8మంది కాంగ్రెస్, 8మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం తెలంగాణ పేరు ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వానికి ఎంత వివక్షత ఉందో ప్రజలు గమనించాలన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

అల్లాదుర్గం, జూలై 23: మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం అందరి బాధ్యత అని డీఆర్డీవో పీడీ శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని చిల్వెర పరిధిలోని ఓ వెంచర్‌లో వన మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మండలంలో 78,500 మొక్కలు నాటాల్సి ఉండగా ఇప్పటి వరకూ 42,800 మొక్కలు నాటడం జరిగిందన్నారు.మిగతా టార్గెట్‌ను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, సీఐ రేణుకారెడ్డి, తహసీల్దార్ సతీశ్, ఎస్సై ప్రవీణ్‌రెడ్డి, ఏపీవో సుధాకర్, పంచాయతీ కార్యదర్శి లింగప్ప, టీపీ జ్యోతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేషారెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, బలరాం, మధు, నర్సింహులు, బేతయ్య, అంజాగౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.

వంశపారంపర్యంగానే భూములొచ్చాయి..